క్లుప్తంగా


31న ఆర్టీసీ లక్కీడిప్

మదనపల్లె సిటీ: మదనపల్లె టు డిపో పరిధిలోని మదనపల్లె– కందూరు మార్గంలో బస్సులో ప్రయాణించిన ప్రయాణికుల కోసం ఈనెల 31న లక్కీడిప్ తీయనున్నట్లు ఆర్టీసీ–2 డిపో మేనేజర్ ఆర్‌సీ నిరంజన్ తెలిపారు. ఈ మార్గంలో ప్రయాణించిన వారు తమ టిక్కెట్టు వెనుక వైపు వారి పేరు, సెల్ నంబర్, ఊరు పేరు రాసి గిఫ్ట్‌బాక్సులో వేయాలన్నారు. లక్కీడిప్‌లో గెలిచిన వారికి ప్రథమ,ద్వితీయ,తృతీయ బహుమతులు అందజేయనున్నట్లు చెప్పారు.

విద్యార్థికి ప్రోత్సాహక బహుమతి

మదనపల్లె సిటీ: విద్య, సేవలో విశేష ప్రతిభ చూపిన డిగ్రీ ఫైనల్ విద్యార్థి ఎ.ఓబులమ్మకు రూ.10 వేల నగదును ఆజ్ బహల్ ట్రస్టు అధినేత ఎం.ఎ.బాషా అందజేశారు. శుక్రవారం కాలేజీలో జరిగిన రిపబ్లిక్ వేడుకల్లో భాగంగా విద్యార్థిని ఓబులమ్మను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కృష్ణవేణి, అధ్యాపకులు పాల్గొన్నారు.

వైభవంగా గణపతి హోమం



విశేష అలంకరణలో స్వామి వారు

వాల్మీకిపురం: స్థానిక కోనేటివీధిలోని శ్రీ లక్ష్మీ కామేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం వైభవంగా గణపతి హోమం నిర్వహించారు. ఉదయం గణపతి పూజ, పుణ్యాహవచనం, పంచకవ్యం, రక్షాబంధనం, రుత్విక్ వరనం, యాగమండపం పూజ, ప్రధాన కలశస్థాపన, ఆరాదన కార్యక్రమాలను నిర్వహించారు. అలాగే సాయంత్రం మహాగణపతికి లోకకళ్యాణం కొరకు 1008 మోదకాలతో హోమం, మహాగణపతి చతురావృత్తి దర్పణం, శ్రీ మహాలక్ష్మి హోమం, లలితా కుంకుమార్చన కార్యక్రమాలను అనంతపురం శివకోటి ఆలయ వ్యవస్థాపకులు శ్రీశ్రీశ్రీ శివయ్య స్వామి వారి శిష్యబృందంచే నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గోనవరపు శీనా స్వామి, అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ప్రమాదాల నివారణకు బారికేడ్ల వితరణ



దాతలు వితరణ చేసిన బారికేడ్లతో పోలీస్ అధికారులు

పీలేరు : ప్రమాదాల నివారణే లక్ష్యంగా స్థానిక ఎంజీఆర్ ఇంజినీరింగ్ కళాశాల, నాగార్జున సిమెంట్ యాజమాన్యం బారికేడ్లు వితరణ చేశారు. సుమారు రూ. 2 లక్షల విలువైన 25 బారికేడ్లు శుక్రవారం సీఐ మోహన్‌రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ ప్రమాదాల నివారణకు ఉపయోగపడే విధంగా దాతలు బారికేడ్లు వితరణ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ రమణ, ఏఎస్‌ఐ హేమసుందరం, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జూదరుల అరెస్ట్

బి.కొత్తకోట: మండలంలోని చౌటకుంటపల్లెలో పేకాట స్థావరంపై శుక్రవారం నిర్వహించిన దాడుల్లో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు పోలీసులు తెలిపారు. వారి నుంచి రూ.10,150 నగదు స్వాధీనం చేసుకున్నామని చెప్పారు.

మాజీ ఎమ్మెల్యే కలిచర్ల వర్ధంతి

బి.కొత్తకోట: మాజీ ఎమ్మెల్యే కలిచర్ల ప్రభాకర్ రెడ్డి రెండో వర్ధంతి కార్యక్రమాన్ని శుక్రవారం స్థానిక జ్యోతిచౌక్‌లో నిర్వహించారు. పార్టీలకు చెందిన నాయకులు, అభిమానులు ప్రభాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

నాణ్యమైన విద్య అందించడమే ధ్యేయం

వాల్మీకిపురం: పేదలు, మైనార్టీలకు, నాణ్యమైన విద్యను అందించడమే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ధ్యేయమని రాష్ట్ర ఉర్దూ అకాడమీ డైరెక్టర్ అబ్దుల్ కలీమ్ అన్నారు. శుక్రవారం స్థానిక నాయక్‌వీధిలోని ఉర్దూ యూపీ స్కూల్లో విద్యార్థులకు ట్యాబ్‌లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రాథమిక దశ నుంచే విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను పెట్టుకొని చదువులో రాణించాలని, సీఎం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం గతంలో ఎన్నడూ లేనివిధంగా విద్యకు ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పేద విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి ఎదిగినప్పుడు ప్రభుత్వ కృషికి సార్థకత చేకూరుతుందని, తల్లిదండ్రుల కలలు సాకారం అవుతాయన్నారు. సమాజ అభివృద్ధి విద్యపైనే ఆధారపడి ఉందని, ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం ఫిరోజ్ సుల్తానా, విశ్రాంత హెచ్ఎం జవ్వాద్ హుస్సేన్, అమీర్ హుస్సేన్, ఉపాధ్యాయులు జమీల్ అహ్మద్, నాజ్ అఖ్తర్, హసీన్ తాజ్, అల్లాబక్ష్, తదితరులు పాల్గొన్నారు.

రెపరెపలాడిన మువ్వన్నెల జెండా

మదనపల్లె : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ కార్యాలయాలు, ఆస్పత్రులు, కోర్టులు, పోలీస్‌స్టేషన్‌లు, ప్రభుత్వ, ప్రైవేట్ విద్యాలయాల్లో గణతంత్ర వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయపతాకాన్ని జడ్జిలు, అధికారులు, ఉపాధ్యాయులు, అధ్యాపకులు ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. సబ్‌కలెక్టరేట్‌లో జరిగిన రిపబ్లిక్ డే వేడుకల్లో హంద్రీనీవా సుజలస్రవంతి యూనిట్–1 స్పెషల్ డెప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర, డీఏఓ శేషయ్య, మున్సిపాలిటీలో చైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమిషనర్ ప్రమీల, వైఎస్సార్ సీపీ కార్యాలయాల్లో మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి, సమన్వయకర్త నిసార్‌అహ్మద్ జెండా ఎగురవేసి వందన సమర్పణ చేశారు.



మదనపల్లె: వైఎస్సార్ సీపీ కార్యాలయంలో జాతీయ జెండాకు వందనసమర్పణ చేస్తున్న నిసార్‌అహ్మద్



మదనపల్లె: సబ్‌కలెక్టరేట్‌లో జెండా ఎగురవేస్తున్న స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ రాఘవేంద్ర

రామసముద్రంలో..

రామసముద్రం: మండలంలో శుక్రవారం ఘనంగా గణతంత్ర దినోత్సవం వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ మురళీధర్, ఆదర్శ పాఠశాలలో ప్రిన్సిపాల్ మునస్వామి నాయక్, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపిడివో నారాయణస్వామి, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ దైవరాజన్, పోలీస్ కార్యాలయంలో ఎస్‌ఐ చంద్రశేఖర్, సచివాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో వేడుకలు నిర్వహించి జాతీయ జెండాను ఎగురవేశారు.

పీలేరులో..

పీలేరు : పీలేరులో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం సర్పంచ్ జీనత్‌షఫీ, తహసీల్దార్ ధనుంజయలు, ఎంపీడీవో మురళీమోహన్‌రెడ్డి, మాజీ సైనికులు తోపాటు జి.వి. రాకేష్‌రెడ్డి, సీఐ మోహన్‌రెడ్డిలు వారి కార్యాలయాల్లో జాతీయ జెండా ఎగురువేశారు. మార్కెట్ యార్డు, తపాలా కార్యాలయం, ఆర్టీసీ బస్టాండ్, పలు ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ, ప్రయివేట్ కళాశాలలు, పాఠశాలల్లో అధికారులు, ఉపాధ్యాయులు, జాతీయ జెండా ఎగురవేసి వందనం చేశారు. మాజీ సైనికుల ఆధ్వర్యంలో పట్టణంలో ర్యాలీ నిర్వహించారు.

వాల్మీకిపురంలో..

వాల్మీకిపురం : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని మండలంలోని ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలల్లో మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో చిన్నారులు తివర్ణ పతకాలను చేతపట్టి జేజేలు పలికారు. స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో పీలేరు ఎమ్మెల్యే చింతల రామచంద్రారెడ్డి జాతీయ జెండాను ఆవిష్కరించి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. అలాగే జూనియర్ సివిల్ కోర్టు, ఎంపీడీఓ కార్యాలయం, పోలీస్ స్టేషన్, ప్రభుత్వాసుపత్రి, ఎంఈవో కార్యాలయాల్లో జాతీయ జెండాను ఆవిష్కరించి, జెండా వందనం చేశారు.

ఊరంతా మువ్వన్నెల జెండానే..

కలకడ : మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఎస్‌ఐ రామకృష్ణారెడ్డి, తహసీల్దార్ ప్రదీప్, ఎంపీడీఓ పరమేశ్వర్ రెడ్డి, ఎంపీపీ శ్రీదేవి, సింగల్‌విండో కార్యదర్శి నాగేంద్ర, అధ్యక్షులు వెంకట్రమణరెడ్డిలు వారి కార్యాలయాల్లో జాతీయ జెండాను ఎగుర వేశారు. అలాగే మండలంలోని బాలయ్యగారిపల్లె సచివాలయంలో ప్రతి ఇంటికీ చెత్తసేకరణ బుట్టలను వితరణ చేసి అందజేశారు.

కలికిరిలో..

కలికిరి: మండల పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. సైనిక పాఠశాలలో ప్రిన్సిపాల్ గ్రూప్ కెప్టెన్ చరణ్ జిత్ సింగ్ పరదేశి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పట్టణంలో స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు 2500 అడుగుల జాతీయ జెండాతో భారీ ర్యాలీ నిర్వహించారు. మండల పరిషత్ ఎంపీపీ నూర్జహాన్, తహశీల్దారు భాగ్యలత, రైల్వే స్టేషన్ స్టేషన్ మేనేజర్ మనోజ్‌కుమార్ జాతీయ జెండా ఆవిష్కరించారు.

కేవీపల్లెలో..

కేవీపల్లె : మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా జరుపుకున్నారు. ఉదయం అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, హాస్టళ్లు, గ్రామ సచివాలయాలు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేసి జెండా వందనం చేశారు.

గుర్రంకొండలో..

గుర్రంకొండ: మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ సీతమ్మ, తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ ఖాజాబీ, ఎమ్మార్సీలో ఎంఈవో సురేంద్రబాబు, పోలీస్‌స్టేషన్లో ఎస్‌ఐ దిలీప్‌కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. పలు పాఠశాలలకు చెందిన విద్యార్థులు ధరించిన పలువురు దేశ నాయకుల వేషాధారణ అందర్ని ఆకట్టుకొంది.

తంబళ్లపల్లెలో..

తంబళ్లపల్లె: స్థానిక జూనియర్ సివిల్‌జడ్జి కోర్టులో ఇన్‌చార్జ్ న్యాయమూర్తి ప్రవీణ్‌కుమార్ త్రివర్ణపతాకాన్ని ఆవిష్కరించి జెండా వందనం చేశారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు నాగమల్‌రెడ్డి, న్యాయవాదులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు. తహసీల్దార్ శ్రీనివాసులు, ఎంపీడీవో సురేంద్రనాథ్, మెడికల్ ఆఫీసర్ వెంకట్రామయ్య, ఎంఈవో త్యాగరాజు, ఎస్‌ఐ లోకేష్‌రెడ్డి త్రివర్ణ పతాకాన్ని ఎగురవేశారు.

ములకలచెరువులో..

ములకలచెరువు: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం రిపబ్లిక్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. గణతంత్ర దినోత్సవ వేడుకల ప్రాముఖ్యతను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. అన్ని శాఖల అధికారులు, ఆయా గ్రామాల ప్రజా ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

పెద్దమండ్యంలో..

పెద్దమండ్యం: మండలంలో గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వాడవాడలా మువ్వెన్నెల జెండా రెపరెపలాడింది. తహసీల్దార్ రాము, ఎంపీపీ గుర్రం పూర్ణచంద్రిక, ఎంపీడీఓ శ్రీధర్‌రావు, విద్యుత్ సబ్‌స్టేషన్‌లో ఏఈ శంకర్‌రెడ్డి, పశువుల ఆసుపత్రిలో డాక్టర్ విక్రమ్‌రెడ్డి, పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌ఐ రామాంజనేయుడు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు జాతీయ జెండా ఎగురవేశారు.

బి.కొత్తకోటలో..

బి.కొత్తకోట: గణతంత్ర దినోత్సవ వేడుకలు శుక్రవారం బి.కొత్తకోట మండలంలో ఘనంగా జరుపుకున్నారు. తహసీల్దార్ రఫీక్‌అహ్మద్, ఎంపీడీఓ శంకరయ్య, కమీషనర్ పీఆర్.మనోహర్, ఏఓ చంద్రశేఖర్, ఎంఈవో రెడ్డిశేఖర్, ఏఈ గిరిధర్, ఏపీఎం మురళీ, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కిరణ్‌కుమార్, ప్రిన్సిపాల్ శీనునాయక్‌లు తమ కార్యాలయాలపై జాతీయ పతాకాన్ని ఎగురవేసి గౌరవ వందనం చేశారు.

పెద్దతిప్పసముద్రంలో..

పెద్దతిప్పసముద్రం: మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, బ్యాంకులు, పోలీస్ స్టేషన్లు, ఆరోగ్య కేంద్రాల్లో శుక్రవారం గణతంత్ర వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ మహమూద్ జాతీయ జెండాను ఎగుర వేశారు.

నిమ్మనపల్లెలో..

నిమ్మనపల్లె : మండల పరిధిలో గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. తహసీల్దార్ సీ.ఆర్.మంజుల, ఎంపీడీఓ కార్యాలయంలో ఏఓ రమేష్‌బాబు, ఎంఈఓ కార్యాలయంలో ఎంఈఓలు పద్మావతి, నారాయణ, ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో డాక్టర్.ప్రత్యూష జాతీయజెండాను ఆవిష్కరించారు.



కలకడ: ఎంపీడీఓ కార్యాలయంలో



కేవీపల్లె : గర్నిమిట్ట పీహెచ్‌సీలో ..



పెద్దతిప్పసముద్రం: రిపబ్లిక్‌డే వేడుకల్లో ఎంపీపీ



మదనపల్లె: మున్సిపల్ కార్యాలయంలో..



పీలేరు పంచాయతీ కార్యాలయంలో..



వాల్మీకిపురం: జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే చింతల



కలికిరి: సీఆర్‌పీఎఫ్ కేంద్రంలో ..









గుర్రంకొండ: జాతీయ జెండాతో విద్యార్థుల ర్యాలీ, తంబళ్లపల్లె: జెండా వందనం చేస్తున్న ఇన్‌చార్జ్ న్యాయమూర్తి ప్రవీణ్‌కుమార్ , బి.కొత్తకోట: జాతీయ నేతలకు కమిషనర్ మనోహర్ నివాళి , ములకలచెరువు: జెండా వందనం చేస్తున్న ఎంపీడీఓ పోలప్ప

కార్యకర్తలకు అండగా ఉంటాం.. ఆశీర్వదించండి

- మాజీ ఎమ్మెల్యే తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నరేష్‌కుమార్‌రెడ్డి, సమన్వయకర్త నిసార్‌అహ్మద్
- విజయవంతంగా నియోజకవర్గ కార్యకర్తల సమావేశం
- ఎంపీ మిథున్‌రెడ్డికి బైక్ ర్యాలీ, గజమాలతో ఘనస్వాగతం



జ్యోతి వెలిగిస్తున్న ఎంపీ మిథున్‌రెడ్డి, సమన్వయకర్త నిసార్‌అహ్మద్ తదితరులు

మదనపల్లె : కార్యకర్తల కష్టంతోనే ఏ పార్టీ గెలుపైనా సాధ్యమని, వైఎస్సార్ సీపీ కార్యకర్తలందరికీ ఏ కష్టం వచ్చినా అండగా ఉంటామని, ప్రతి ఒక్కరినీ కంటికిరెప్పలా కాపాడుకుంటామని మాజీ ఎమ్మెల్యే డాక్టర్ దేశాయ్‌తిప్పారెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి, సమన్వయకర్త నిసార్ అహ్మద్, ఏపీఎండీసీ చైర్‌పర్సన్ షమీంఅస్లాం అన్నారు. శుక్రవారం పట్టణంలోని మిషన్ కాంపౌండ్‌లో జరిగిన వైఎస్సార్ సీపీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశానికి పెద్దసంఖ్యలో ప్రజలు తరలివచ్చారు. సమావేశం సందర్భంగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు, వైఎస్సార్ సీపీ జెండాలు పట్టణమంతా కనువిందు చేశాయి. కార్యకర్తల సమావేశానికి హాజరవుతున్న ఎంపీ మిథున్‌రెడ్డికి ఘనస్వాగతం పలికారు. తట్టివారిపల్లె సర్కిల్ నుంచి కురవంక సర్పంచ్ చిప్పిలి చలపతి ఆధ్వర్యంలో దాదాపు 200మందికి పైగా యువకులు ద్విచక్రవాహనాల్లో ఎంపీ కాన్వాయ్ వెంబడి.. జై జగన్..జై వైఎస్సార్ సీపీ అంటూ నినాదాలు చేస్తూ బైక్‌ర్యాలీ నిర్వహించారు. మిషన్ కాంపౌండ్ ఎంట్రన్స్‌లో మున్సిపల్ చైర్‌పర్సన్ మనూజారెడ్డి ఆధ్వర్యంలో కౌన్సిలర్లు, క్రేన్ సహాయంతో ఎంపీ మిథున్‌రెడ్డికి భారీ గజమాలను అలంకరించి ఘనస్వాగతం పలికారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో.. మాజీ ఎమ్మెల్యే డాక్టర్.దేశాయ్‌తిప్పారెడ్డి మాట్లాడుతూ నాలుగన్నరేళ్ల తర్వాత వైఎస్సార్ సీపీ కార్యకర్తలను అందరినీ కలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వంలో జగనన్న మెరుగైన పాలనతో ...అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల ద్వారా ప్రతి ఇంటికీ మేలు చేశారన్నారు. మాజీ ఎమ్మెల్సీ బి.నరేష్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ.. కుప్పం నియోజకవర్గ పరిశీలకుడిగా తాను ఉన్నానని, అక్కడ 50వేల మందితో సర్వే నిర్వహిస్తే వైఎస్సార్ సీపీ అభ్యర్థి భరత్ 12వేల మెజారిటీతో గెలుస్తారని తేలిందన్నారు. కుప్పంలోనే వైఎస్సార్ సీపీ గెలిచే పరిస్థితి ఉందంటే, రాష్ట్రమంతటా ఎలా ఉంటుందో ఆలోచించాలన్నారు. సమన్వయకర్త నిసార్‌అహ్మద్ మాట్లాడుతూ.. తొలుత కార్యకర్తలకు తనను పరిచయం చేసుకున్నారు. కులసమీకరణాల్లో భాగంగా మైనారిటీ వర్గానికి చెందిన తనను సమన్వయకర్తగా నియమించినందుకు సీఎం జగన్ మోహన్‌రెడ్డి, ఎంపీ మిథున్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు తనను ఆదరించి, ఎమ్మెల్యేగా గెలిపిస్తే... పట్టణంలో ట్రాఫిక్‌సమస్య పరిష్కారానికి ఔటర్ రింగ్‌రోడ్డు నిర్మిస్తామన్నారు. మెడికల్ కళాశాల పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. ఎంపీ సహకారంతో నిమ్మనపల్లె, రామసముద్రం డబుల్‌రోడ్డు పనులు త్వరితగతిన పూర్తిచేయిస్తామన్నారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు వెలుగుచంద్ర, ఆనందపార్థసారధి, దండుకరుణాకర్ రెడ్డి, భువనేశ్వరిసత్య, శీలంరమేష్, పోతిరెడ్డివసంత్ రెడ్డి, గార్లచంద్రమౌళి, ఎస్.ఇర్ఫాన్‌ఖాన్, గుండ్లూరు రఫీ, పోతబోలునాగరాజ, సురేంద్ర, రోలింగ్‌మల్లిక, నూర్‌అహ్మద్, ఎస్.ఫిర్దోస్‌ఖాన్, సాదిక్‌పీర్, కోటూరి ఈశ్వర్, మస్తాన్‌రెడ్డి, జన్నేరాజేంద్రనాయుడు తదితరులు పాల్గొన్నారు.

ప్రతి గడపకు సంక్షేమ ఫలాలు



ప్రజలతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే ద్వారకనాథ్‌రెడ్డి

ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి

ములకలచెరువు: జగనన్న పాలనలో ప్రతి గడపకు ఏదో రూపంలో సంక్షేమ ఫలాలు అందాయని ఎమ్మెల్యే పెద్దిరెడ్డి ద్వారకనాథ్‌రెడ్డి అన్నారు. గడప, గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం ఎమ్మెల్యే ములకలచెరువులోని రాజీవ్ నగర్, కదిరి రోడ్డు, ఉమా శంకర్ కాలనీల్లో ప్రతి ఇంటికీ వెళ్ళి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అలాగే వైఎస్సార్‌సీపీ పాలనలో ఏ పథకం ద్వారా ఎంత లబ్ధి చేకూరింది, జగనన్న పాలన ఎలా ఉంది అడిగి తెలుసుకున్నారు. మళ్ళీ ఇలాంటి ప్రభుత్వమే రావాలని ప్రజలు ఎమ్మెల్యే ఎదుట హర్షం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో ఏదైనా ఒక సంక్షేమ పథకం మంజూరు కావాలంటే సిఫారసు ఉండాలని, జన్మభూమి కమిటీలకు దక్షిణ సమర్పించుకుంటేనే పథకాలు అందేవని ఎద్దేవా చేశారు. వైఎస్సార్‌సీపీ పాలనలో సచివాలయ, వలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను మంజూరు చేస్తూ అవినీతిరహిత పాలన అందిస్తున్నారన్నారు. జరగబోవు ఎన్నికల్లో ప్రజలంతా మళ్ళీ జగనన్నను గెలిపించుకునేందుకు కృషి చేయాలని సూచించారు. ఆయన వెంట ఎంపీపీ సాయిలీలా, జెడ్పీటీసీ మోహన్‌రెడ్డి, మండల కన్వీనర్ మాధవరెడ్డి, సర్పంచ్‌లు రహమత్‌బి, మంజుల, ఎంపీటీసీలు ఆయిషా, రేష్మాతో పాటు అధికారులు వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

ప్రతిభకు పురస్కారం



అవార్డు అందుకుంటున్న ఎంపీడీఓ శేషగిరిరావు



ఎంపీడీఓ గిరిధర్‌రెడ్డి



మల్లయ్యకొండ ఆలయ ఈఓ రమణ



వాల్మీకిపురం సీఐ సురేష్ కుమార్

అన్నమయ్య జిల్లా రాయచోటి పోలీస్ పేరెడ్ మైదానంలో భారత గణతంత్ర దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రభుత్వ అధికారులకు ప్రతిభా పురస్కారాలను జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, జిల్లా ఎస్పీ కృష్ణారావు అందజేశారు. - సాక్షి నెట్‌వర్క్

ఘనంగా జెండా పండుగ



జెండాకు వందనం చేస్తున్న నాయకులు

కురబలకోట: రాజ్యాంగ హక్కులు అందివచ్చిన రోజే రిపబ్లిక్‌డే అని జెడ్పీటీసీ బైసాని జ్యోతి, ఎంపీపీ బి. దస్తగిరి అన్నారు. శుక్రవారం మండలపరిషత్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో బైసాని చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీటీసీ ఎం. ఆనందరెడ్డి, ఎంపీడీఓ దిలీఫ్‌కుమార్, యాసానుల్లా తదితరులు పాల్గొన్నారు.